31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 16 నవంబర్ 2025 | పేజీలు : 8

## విద్యుత్ సబ్ స్టేషన్‌లో మద్యం పార్టీ



**చురకలు విలేఖరి,జగిత్యాల, నవంబర్, 15 :** జగిత్యాలలో సంచలనంగా మారిన విద్యుత్ అధికారుల మద్యం పార్టీ విధ్యుత్ సబ్ స్టేషన్ లోనే శనివారం రాత్రి పార్టీ చేసుకొంటున్న ముగ్గురు అసిస్టెంట్ లైన్మెన్లు, ప్రభాకర్, బాలకృష్ణ, రాజశేఖర లు విద్యుత్ సిబ్బంది. విధ్యుత్ సబ్ స్టేషన్ లో విధులు నిర్వహించడం తప్ప ఎలాంటి కార్యక్రమాలు, విందులు, నిర్వహించడం నిషేధం ఆయునప్పటికి రిఫ్రెష్ అవుతున్నామంటూ . అధికారుల హల్చల్ చేయడం గమనర్హం.మద్యం పార్టీలకు అడ్డాగా మారిన విద్యుత్ సబ్ స్టేషన్ వల్ల,రాత్రి వేళలో మద్యంతో చిందులు ఏంటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు, ఈ వ్యవహారం పై ఉన్నాతాధికారులు ఎలా వ్యవహారుస్తారో చూడవలసి ఉంది.

## టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ రద్దు

◆డిసెంబర్ లో రాష్ట్ర మహాసభలు

◆ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ ఏర్పాటు




**చురకలు ప్రతినిధి,హైదరాబాద్, నవంబర్ 15 :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) తృతీయ మహాసభలు డిసెంబర్ లో జరపాలని ఫెడరేషన్ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం నిర్ణయించింది. కాలపరిమితి ముగిసినందున ఫెడరేషన్ రాష్ట్ర కమిటీని పూర్తిగా రద్దు చేస్తూ తీర్మానించింది. రాష్ట్ర మహాసభల నిర్వహణకు కన్వీనింగ్ కమిటీ ఏర్పాటు చేస్తూ సమావేశం తీర్మానించింది. శనివారం హైదరాబాద్ లో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అన్ని జిల్లాల నుంచి రాష్ట్ర ఆఫీస్ బేరర్లు, కార్యవర్గ సభ్యులు, జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు, రాష్ట్ర కౌన్సిల్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య ను సంఘం నుంచి శాశ్వతంగా తొలగిస్తూ ఇటీవల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వ్యవస్థాపక సభ్యుల సమావేశం తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. అదేవిధంగా 2025-27 సంవత్సరాలకు గాను రాష్ట్ర అధ్యక్షుడి నేతృత్వంలో జరిగిన జిల్లాల మహాసభల్లో ఎన్నికైన జిల్లా కమిటీలు యధావిధిగా కొనసాగించాలని సమావేశం తీర్మానించింది. ఇప్పటివరకు మహాసభలు జరగని జిల్లాల్లో ఉన్న అన్ని పాత కమిటీలను రద్దు చేస్తూ తీర్మానించింది. త్వరలో ఆయా జిల్లాల్లో అడ్ హక్ కమిటీలు వేసి జిల్లా మహాసభలు జరపాలని, నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ స్కీం అమలు చేయాలని, జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య,వైద్య సదుపాయం కల్పించాలని, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ స్కీం అమలు చేయాలని సమావేశం విజ్ఞప్తి చేసింది.

**బసవ పున్నయ్య తొలగింపుకు రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం ఆమోదం**

ఫెడరేషన్ ను విచ్చిన్నం చేసి నవతెలంగాణలో పనిచేస్తున్న జర్నలిస్టులను, రాష్ట్ర నాయకులను, ఫెడరేషన్ సభ్యులను తప్పుదారి పట్టిస్తూ సంఘానికి సంబంధించిన లెక్కలు చెప్పకుండా సంఘం యొక్క కార్యక్రమాలు

2లో

## రాష్ట్రవ్యాప్తంగా ఓటరు జాబితా

◆ప్రత్యేక తీవ్ర సవరణపై సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్




**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 15 :** రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి శనివారం తెలంగాణలోని అన్ని ఇఆర్ఓలు, ఏఆర్ఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక తీవ్ర సవరణ (Special Intensive Revision - SIR) కార్యక్రమం పురోగతి, అలాగే పెండింగ్‌లో ఉన్న ఎన్నికల సంబంధిత అంశాలను ఆయన సమీక్షించారు.ఓటర్ జాబితా నవీకరణ, క్లెయిమ్‌లు-అభ్యంతరాల పరిష్కారం, ఫీల్డ్ ధృవీకరణ, డేటా ఎంట్రీ ఖచ్చితత్వం వంటి ముఖ్య అంశాలపై సీఈఓ అధికారులు నివేదికలు సమర్పించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కట్టుబడి అమలు చేయాలని, ప్రతి దశలోనూ ఖచ్చితత్వం, జాగ్రత్త,సమయపాలన పాటించాల్సిందే అని ఆయన సూచించారు. SIR సంబంధించిన పెండింగ్ పనులను

2లో

## ధాన్యం కొనుగోళ్లలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

◆జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 15 :** ధాన్యం కొనుగోళ్లలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. శనివారం పెగడపల్లి మండల కేంద్రంలో, కొండయ్యపల్లి గ్రామంలో, గొల్లపల్లి మండల కేంద్రంలో (ఏఎంసి), రాపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సందర్శించి, కొనుగోలు కేంద్రాల పనితీరును సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వరి ధాన్య బస్తాల బరువును స్వయంగా తనిఖీ చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, నిష్పాక్షికంగా కొనుగోలు జరిగేలా చూడాలని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు. అలాగే కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని నిల్వల్లో ఆలస్యం లేకుండా వెంటనే రైస్ మిల్లులకు తరలించే చర్యలు తీసుకోవాలని, వాహనాల రవాణా ప్రక్రియలో ఎలాంటి అంతరాయం లేకుండా అధికారులు, మిల్లర్లు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. రైతులు సౌకర్యంగా, సమస్యలేమీ లేకుండా తమ ధాన్యాన్ని విక్రయించుకునే విధంగా ప్రతి కేంద్రంలో అవసరమైన సిబ్బంది, తూకం పరికరాలు, టైంటైన్స్ ను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ సందర్శనలో డి ఎస్ వో జితేందర్ రెడ్డి, డి సి వో మనోజ్ కుమార్, మండల తహసీల్దార్లు, వ్యవసాయాధికారులు, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## కుక్క కరిచిన కేసుల్లో ప్రత్యేక పర్యవేక్షణ అవసరం

◆జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 15 :** కుక్క, కోతి కరిచిన వారికి చికిత్స పట్ల ప్రత్యేక పర్యవేక్షణ అవసరమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ శనివారం సందర్శించారు.చికిత్స కోసం వచ్చిన పలువురు వృద్ధులతో మాట్లాడి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. బిపి, షుగర్ వంటి వ్యాధులకు కావలసిన మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా ఇస్తారని వారికి సూచించారు. వృద్ధురాలికి అవసరమైన మాత్రలను అందజేశారు. 40 సంవత్సరాలు దాటిన మహిళలకు విటమిన్, ఐరన్, కాల్షియం మాత్రలను పంపిణీ చేయాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు.కుక్క, కోతి కరిచిన వారిపై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలని, క్రమం తప్పకుండా చికిత్స అందిస్తూ కోర్సు పూర్తయ్యే వరకు నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని ఆదేశించారు. చిన్నారుల నెలవారి టీకాలు, గర్భిణీల నాలుగు ఆరోగ్య పరీక్షలు 100 శాతం పూర్తి చేయాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలు, ఇతర వైద్య సేవలను సూచించే బోర్డులను ఏర్పాటు చేయాలని తెలిపారు.

**విటమిన్ గార్డెన్ పై దృష్టి పెట్టాలి**

ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విటమిన్ గార్డెన్లపై బయోసైన్స్ ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను

2లో

## కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వం

**-కొనుగోలు కేంద్రాల్లో అవినీతికి తావు లేదు**

**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 15 :** కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వం అని పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. శనివారం జూలపల్లి మండలం కీచులాటపల్లి, కాచాపూర్ మరియు వెంకట్రావుపల్లి గ్రామాల్లో సింగిల్ విండో మరియు ఐకేపీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను శనివారం రోజున స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్లు, డైరక్టర్లు, మార్కెట్ డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కుక్క కరిచిన కేసుల్లో ప్రత్యేక పర్యవేక్షణ అవసరం

**మొదటి పేజీ తరువాయి...**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. పాఠశాలల్లో విటమిన్ గార్డెన్లను ఆకర్షణీయంగా ఏర్పాటు చేయడమే కాకుండా పండిస్తున్న కూరగాయలు, ఆకుకూరల్లో ఏ రకమైన విటమిన్లు, మినరల్స్ ఉన్నాయో విద్యార్థులకు తెలిసేలా ప్రదర్శన బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. తీసుకునే ఆహార పదార్థాల ద్వారా శరీరానికి ఏ రకమైన విటమిన్లు అందుతాయో తెలియజేయడమే విటమిన్ గార్డెన్ ప్రధాన ఉద్దేశమని అన్నారు. ప్రతి పాఠశాలలో స్నేహిత బోర్డులు, విద్యార్థుల కెరియర్ చార్ట్ తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, విద్యాశాఖ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి ఉన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా ఓటరు జాబితా



**మొదటి పేజీ తరువాయి...**వేగంగా పూర్తి చేసి, ఓటర్ జాబితా నాణ్యతను మరింత మెరుగుపర్చే దిశగా శ్రద్ధగా పనిచేయాలని సీఈఓ ఆదేశించారు. ఖచ్చితమైన, లోపరహిత ఓటర్ జాబితా ఎన్నికల నిర్వహణకు అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కరీంనగర్ కలెక్టరేట్ నుండి అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్ పాల్గొన్నారు.

## నవంబర్ 17 నుంచి సీసీఐ,మార్కెట్ యార్డు కేంద్రాలకు పత్తి తీసుకొని రావద్దు

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పెద్దపల్లి), నవంబర్ 15 :** నవంబర్ 17 నుంచి జిల్లాలోని మార్కెట్ యార్డులు, సీసీఐ మరియు ప్రైవేట్ కేంద్రాలకు పత్తి తీసుకొని రావద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రైతాంగానికి విజ్ఞప్తి చేస్తూ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. భారత పత్తి సంస్థ పత్తి జిన్నింగ్ మిల్లుల విషయంలో విధించిన నిబంధనలు సడలించే వరకు నవంబర్ 17 నుండి రాష్ట్ర వ్యాప్తంగా సిసిఐ కొనుగోలు, ప్రైవేటు కొనుగోలు పూర్తిగా నిలుపుదల చేస్తున్నట్లు జిన్నింగ్ మిల్లు యాజమాన్యం తెలిపారు. ఈ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు రైతులు మార్కెట్ కు గాని లేదా జిన్నింగ్ మిల్ వద్దకు పత్తి తీసుకొని రావద్దని అన్నారు. ఆ సీసీఐ కు పత్తి అమ్ముకునే రైతులు తమ యొక్క స్లాట్ బుకింగ్ అయినా కూడా పత్తి తీసుకు రావద్దని తెలిపారు. కొనుగోళ్ల విషయంలో తదుపరి ఆదేశాలు వచ్చేవరకు రైతులు పత్తిని అమ్మకానికి తీసుకొని రావద్దని కలెక్టర్ స్పష్టం చేశారు.

# టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ రద్దు



**మొదటి పేజీ తరువాయి...** నిర్వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన బసవ పున్నయ్యను తొలగిస్తూ రాష్ట్ర అత్యవసర సమావేశం చేసిన తీర్మానాన్ని ఈ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన సభ్యత్వ రుసుము లెక్కలు చెప్పకుండా, డైరీ, మ్యాగజిన్ ద్వారా ఫెడరేషన్ కు వచ్చిన ఆదాయం లెక్కలు చూపకుండా, జిల్లాల మహాసభలు జరపకుండా అడ్డుకుంటూ, సంఘాన్ని విచ్చినం చేసిన అతన్ని ఫెడరేషన్ నుండి శాశ్వతంగా బహిష్కరించడాన్ని సభ్యులందరూ విస్తృతస్థాయి ఏకగ్రీవంగా ఆమోదించారు. బహిష్కరణకు గురైన బసవ పున్నయ్య కు ఇక నుంచి టీడబ్ల్యూజేఎఫ్ కు ఎలాంటి సంబంధం లేదని సమావేశం స్పష్టం చేసింది. ఫెడరేషన్ పేరుతో ఎలాంటి కార్యక్రమాలు, కార్యకలాపాలు నిర్వహించరాదని సమావేశం తీర్మానించింది. ఈ విషయాన్ని జర్నలిస్టులు, ఫెడరేషన్ శ్రేయోభిలాషులు గ్రహించాలని విజ్ఞప్తి చేసింది. టీడబ్ల్యూజేఎఫ్ పేరుతో ఆయన కార్యక్రమాలు చేస్తే... అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకునే బాధ్యతలను రాష్ట్ర కన్వీనింగ్ కమిటీకి అప్పగించింది.

**రాష్ట్ర మహాసభల కన్వీనింగ్ కమిటీ ఏర్పాటు**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర తృతీయ మహాసభల నిర్వహణ, ఇతర కార్యక్రమాల నిర్వహణకు ఎనిమిది మందితో రాష్ట్ర కన్వీనింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో కన్వీనర్ గా మామిడి సోమయ్య, కో- కన్వీనర్లుగా పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, ఎం. యాదగిరి, వల్లాల జగన్, ఆర్. వెంకటేశ్వర్లు, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపురావు, కర్ర అనిల్ రెడ్డి, జి. వెంకటేశ్వర్లు ఉన్నారు. అదేవిధంగా సంఘం జాతీయ వ్యవహారాల కమిటీ కన్వీనర్ గా సీనియర్ జర్నలిస్టు కూసం సారంగపాణి ని సమావేశం నియమించింది.

## బాధితున్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**-ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి ఆదుకుటాం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 15 :** ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామంలో గ్యాస్ సిలిండర్ లీక్ అయ్యి వంటగది దగ్దమై నష్టపోయిన బాధితులు బద్ది పడిగే మహేందర్ రెడ్డిని ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం పరామర్శించారు. గ్యాస్ సిలిండర్ లీక్ అయ్యి దగ్ధమైన వంట గదిని నాయకులు పరిశీలించారు. సంఘటన ఎలా జరిగిందని బాధితున్ని అడిగి తెలుసుకొని పరామర్శించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్యలు మాట్లాడుతూ బాధితునికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. బాధితున్ని పరామర్శించిన వారిలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ గౌస్ భాయ్ ఏఎంసి వైస్ చైర్మన్ గుండా డి రామిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు అందే సతీష్, తాజా మాజీ సర్పంచ్ కదిరే రజిత శ్రీనివాస్ గౌడ్, నాయకులు బండారి బాల్ రెడ్డి, రాజు నాయక్, ఏ రవి యాదవ్, మండే శ్రీనివాస్ యాదవ్, చెట్కూరి బాలా గౌడ్, రమేష్ యాదవ్, రాములు గౌడ్‌లు పరామర్శించారు.

## పంట మార్పిడి ద్వారా భూములు సారవంతంగా మారుతాయి

**-సేంద్రీయ ఎరువులకు ప్రాధాన్యతనివ్వాలి**

**-నియోజకవర్గ రైతులకు 60 కోట్లు బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దే**

**-ఆయిల్ ఫామ్ సాగు ద్వారా అధిక లాభాలు**

**-పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 15 :** పంట మార్పిడి ద్వారా భూములు సారవంతంగా మారుతాయని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. శనివారం సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 72వ అఖిల భారత సహకార సంఘం వారోత్సవాలకు ముఖ్య అతిథిగా పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు హాజరయ్యారు. అనంతరం జిల్లా ఉద్యాన, వ్యవసాయ, జిల్లా సహకార, ప్యాక్ మరియు తిరుమల ఆయిల్ కెం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొని రైతులకు పలు సూచనలు ఎమ్మెల్యే విజయరమణ రావు చేశారు. ముందుగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...రైతులు వరితో పాటు ఆరుతడి పంటలకు ప్రాధాన్యతను ఇవ్వాలని ఆరుతడి పంటల ద్వారా అధిక లాభాలు అర్జించవచ్చునని పేర్కొన్నారు. నిత్యం వరి వేయడం ద్వారా భూమిలో ఉన్న సారవంతం పూర్తిగా పోయి భూములు సౌడు భూములుగా మారుతున్నాయని అన్నారు. సేంద్రియ ఎరువుల ద్వారా భూములు సారవంతంగా మారే అవకాశాలు ఉన్నాయని అధిక యూరియా వాడడం ద్వారా దిగుబడులు సైతం తగ్గుతున్నాయని పేర్కొన్నారు. రైతులకు ఉన్న భూములలో కొంత భాగం ఇతర పంటలకు మార్చుకోవాలని సూచించారు. వ్యవసాయ అధికారులు శాస్త్రజ్ఞుల సూచనల మేరకు ఆయిల్ ఫామ్ సాగు చేయాలని ఖర్చు తక్కువగా ఉండి ఆదాయం ఎక్కువగా వస్తుందని పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్ సాగుతో 35 సంవత్సరాలు లాభాలు అర్జించవచ్చునని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఆయిల్ ఫామ్ మొక్కలను ఉచితంగా అందిస్తుందని 90 శాతం సబ్సిడీపై డిప్ ఇరిగేషన్ అందిస్తుందని పేర్కొన్నారు. చీడ పీడల బెడద ఉండదని తుఫాను లాంటి వాడిని సైతం తట్టుకుంటుందని, మొదటి మూడు సంవత్సరాలు అంతర్ పంటలు వేసుకోవచ్చు అని సూచించారు. అలాగే రైతులందరూ వాతావరణానికి అనుగుణంగా అనురాధ కార్తిలోనే నార్లు పోయాలని రైతులను కోరారు. అలుకుడు ద్వారా దిగుబడి ఎక్కువ వస్తుందని సూచించారు. అతి పెద్ద భారతదేశంలో 150 కోట్ల రైతంగం ఉన్నప్పటికీ ఫామ్ ఆయిల్ ను పక్క దేశాల నుండి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నయని పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్ ద్వారా రైతులకు ఒక్క ఎకరాకు ఒక లక్ష రూపాయల ఆదాయం చేపడుతుందని పేర్కొన్నారు. రైతులు నానో యూరియాను వినియోగించాలని దీని ద్వారా సత్ఫలితాలు ఉన్నాయని తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గం లో 60 వేల కోట్ల రూపాయల రైతు బోనస్ ను అందించామని ప్రస్తుత సీజన్ లో అది 100 వేలకోట్లకు చేరుకునే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. గతంలో పాలించిన పాలకులు, రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని ప్రస్తుతం రైతుల వద్దకు వచ్చి కపట ప్రేమ మొసలి కన్నీరు కారుస్తున్నారని అలాంటి వారిని ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని పేర్కొన్నారు. జిల్లా ఉద్యాన శాఖ, తిరుమల ఆయిల్ కం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ ఫామ్ పై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మోహన్ రావు మరియు అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతుల తో పాటు పలువురు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు జరపాలి

**-జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్. లత**



**చురకలు ప్రతినిధి, నవంబర్ 15 :** రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు జరపాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్. లత అన్నారు. శనివారం కొడిమ్యాల మండలంలోని హిమ్మత్ రావుపేట గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, మల్యాల మండలంలోని కొండగట్టు, ముత్యంపేట గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లు చేసే సమయంలో నాణ్యత ప్రమాణాలను పరిశీలించాలని, తేమ 17 శాతం ఉంటే ధాన్యాన్ని తూకం వేయాలని సూచించారు. తూకం అయిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లను సక్రమంగా చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వామి, డిఎం సివిల్ సప్లయ్ జితేందర్ ప్రసాద్, ఆర్ఐ కరుణాకర్, ఎఎంపి రమ, కమిటి సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 15 :** జగిత్యాల జిల్లా యునైటెడ్ క్రిస్టియన్ ఫెలోషిప్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా జగిత్యాల సిఎస్ఐ వెస్లీ చర్చ్ పాస్టర్ రెవ.డా. ఆర్. జీవ రత్నంను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 200 మందికి పైగా క్రైస్తవ పాస్టర్లు, నాయకులతో కలిసి సమాజ శ్రేయస్సు, అభ్యున్నతి కొరకు విస్తృతంగా పని చేయాలని, అడహక్ కమిటితో జిల్లా కార్యవర్గం ఎన్నికలను నిర్వహించినట్లు అడహక్ కమిటి సభ్యులు శనివారం విలేకదులకు వెల్లడించారు. యునైటెడ్ క్రిస్టియన్ ఫెలోషిప్ 2025-2027 జిల్లా కార్యవర్గం ఎన్నికల కొరకు అడహక్ కమిటి ఇటివల స్వీకరించిన నామినేషన్లలో అన్ని పదవులకు ఒక్కొక్క నామినేషన్ మాత్రమే వచ్చినందున అన్ని పదవులను ఏకగ్రీవంగా తీర్మానించి ప్రకటిస్తునట్లు తెలిపారు. ఉపాధ్యక్షులుగా పాస్టర్ ఎలియా మెంగు(మెట్పల్లి), పాస్టర్ డి.శాంతి కుమార్ (ధర్మపురి), ప్రధాన కార్యదర్శి పాస్టర్ ఏ. సిల్వాన్ ( జగిత్యాల), కోశాధికారి పాస్టర్ ఆర్.గిద్యోన్ (అబ్రహీంపట్నం), సహాయ కార్యదర్శులుగా పాస్టర్ గసికంటి సామ్యేల్ (భూషణ్ రావుపేట), జి. లాజర్ (శేకల్ల)లను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని మండలాల నుండి ఒక్కొక్కరిని ముండల ఎక్జిక్యూటివ్ సభ్యునిగా ఎన్నుకోవటం జరిగిందని తెలిపారు. పాస్టర్ సామ్యేల్ నాయక్ (మెట్పల్లి) ని గౌరవ జిల్లా అధ్యక్షులుగా, బ్రదర్ సతీష్ కుమార్ (కోరుట్ల)ను జిల్లా చీఫ్ అడ్వైజర్ జిల్లా అడహక్ కమిటి సభ్యులు దయానంద్ (కోరుట్ల), ఎలియా (కొడిమ్యాలు), డేవిడ్ (ధర్మపురి), బెన్నీ (జగిత్యాల ), ప్రభు చరణ్ (జగిత్యాల) ను గౌరవ సలహాదారులుగా నియమించినట్లు కమిటి సభ్యులు తెలిపారు.

# బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 15 :** జగిత్యాల రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో శనివారం జిల్లా మహిళా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారికత, సఖి వారి ఆధ్వర్యంలో బాల్య వివాహాల పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం,జిల్లా మహిళా సాధికారత కేంద్రం,చైల్డ్ హెల్ప్ లైన్ విభాగం,సఖి వన్ స్టాప్ సెంటర్ విభాగల నుండి ఉద్యోగులు జగిత్యాల రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో బాల్య వివాహాల పై ప్రత్యేక అవగాహన కల్పించారు.పలు పాఠశాలల్లోని విద్యార్థులకు అవగాహన కల్పించి వారికి వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు.చిన్న వయసులో వివాహం చేయడం వల్ల అమ్మాయిలు మానసికంగా బలహీన పడతారన్నారని ,బాల్య వివాహాల వల్ల శారీరకంగా జరిగే అనర్ధాలపై అవగాహన కల్పించారు.బాల్య వివాహాల నిషేధ చట్టం గురించి వివరించి గ్రామాలలో బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కు తెలియజేయాలని టోల్ ఫ్రీ నెంబర్స్ 181, 14567, 1930,పోక్సో చట్టం గురించి వివరిం చారు.చిన్న వయసులోఎవరికి వివాహం చేయకూడదని చేస్తే వారిని చట్ట ప్రకారం ఎలా శిక్షిస్తారో తెలియజేసి పోక్సో యాక్ట్ గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శులు, సూపర్వైజర్, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఉద్యోగులు, ఉపాధ్యాయులు,అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు,పారామెడికల్ సిబ్బంది,తల్లిదండ్రులు,విద్యార్థినులు, మహిళా సంఘం నాయకులు, కిశోర బాలికలు,మహిళలు,పాల్గొన్నారు.



# పద్మజ సేవలు విశిష్టం



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 15:** జగిత్యాల డివిజన్ ఆర్డీవో కార్యాలయంలో సీనియర్ సిటిజెన్స్ సెక్షన్ సహాయకు రాలు పద్మజ నిరాధారణకు గురవుతున్న వృద్ధుల కేసుల పరిష్కారం లో విశిష్ట సేవలు అందించారని పట్ల తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసి యేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్‌కుమార్ కొనియాడారు. శనివారం సీనియర్ సిటిజెన్స్ జిల్లా కార్యాలయం లో పద్మజ సీనియర్ సహాయకురాలిగా పదోన్నతి పొంది ఎండపల్లి కి బదిలీ అయిన సందర్బంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా కోశాధికారి వెల్మల ప్రకాష్ రావు, ఎఫ్. ఆర్. వో కొండయ్య, ప్రతినిధులు బ్రహ్మయ్య, కరుణ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత దంత వైద్యశిబిరం

**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 15 :** జగిత్యాల పట్టణంలోని ఇస్లాంపుర మసీద్ వద్ద నేడు ఫేస్ డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు డా. ఇనాయత్ బేగ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ఇస్లాంపురలో నేడు నిర్వహించే దంత వైద్యశిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందిస్తామని తెలిపారు.

## శాస్త్రీయ నాట్యంలో ఉచిత శిక్షణ

**చురకలు విలేకరి,జగిత్యాల, నవంబర్ 15 :** జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రదర్శించే శాస్త్రీయ నాట్య ప్రదర్శన పాల్గొనే విద్యార్థులకు మేదిని లలితా కళాక్షేత్రం సహకారంతో ఉచిత నాట్యశిక్షణ అందించనున్నారు. మేదిని భుజంగరావు నాట్యాచార్యులచే కళా ప్రదర్శనకు ఉచితంగా శిక్షణ ఇచ్చి, పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రశంసపత్రాలు అందించనున్నారు.ఈ ఉచిత శిక్షణలో పాల్గొనే విద్యార్థులు 9441132186, 8979871225 నంబర్లను సంప్రదించాలని మేదిని లలితా కళాక్షేత్రం నిర్వహకులు భుజంగరావు కోరారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి



**చురకలు ప్రతినిధి,ధర్మపురి,నవంబర్ 15 :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలని ధర్మపురి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య లక్ష్మణ్ అన్నారు.శనివారం తిమ్మాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో తిమ్మాపూర్,రాయపట్నం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు.రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడాప్షన్ ఆఫీసర్ వి. రాము, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సంఘనబట్ల దినేష్,సహకార సంఘం ఉపాధ్యక్షుడు గటికె సత్తెయ్య,సంఘ పాలకవర్గ సభ్యులు,సంఘ ఇంచార్జి సిఈఓ పి.వేణు,సంఘ సిబ్బంది,కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

## మున్సిపల్ నూతన కార్యాలయంలో సేవలు ప్రారంభం



**చురకలు విలేకరి, రాయికల్, నవంబర్ 15 :** రాయికల్ పట్టణంలో నూతనంగా నిర్మించిన మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నుండి మున్సిపాలిటీ సేవా కార్యక్రమాలు ప్రారంభమవుతాయని మున్సిపల్ కమిషనర్ మనోహర్ అన్నారు.శనివారం రాయికల్ పట్టణ నూతన మున్సిపల్ కార్యాలయంలో నూతన ప్రజాసేవలా ప్రారంభం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాత మున్సిపల్ కార్యాలయం నుండి నూతన మున్సిపల్ కార్యాలయంలో ఇక నుండి సేవలు ప్రారంభమవుతాయని పట్టణ ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకటి, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు,మాజీ కౌన్సిలర్లు మ్యాకల అనురాధ రమేష్,తురగ శ్రీధర్ రెడ్డి,మ్యాకల కాంతారావు, సాయికుమార్,మాజీ కో ఆప్షన్ సభ్యులు పిప్పోజీ మహేందర్ బాబు,సోహేల్, వనిత గణేష్, హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్,బిజెపి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శివ పార్వతుల కళ్యాణం

**-కాలభైరవ స్వామి ప్రతిష్ట మహోత్సవం,**
**ఆలయ అభివృద్ధికి అవసరమున్నప్పుడు తమ వంతు సహకారాన్ని అందిస్తాం**
**-ఆది, కేకేలకు మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికిన ఆలయ కమిటీ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 15 :** ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామంలోని అతి పురాతన శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి అవసరమున్నప్పుడు సహాయ సహకారాలు ప్రభుత్వపరంగా అందిస్తామని ప్రభుత్వ విప్పు వేముల వాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు.మొదటగా ఆలయ కమిటీ వారు మంగళ వాయిద్యాలతో వారికి ఘనస్వాగతం పలికారు. రాజన్నపేట గ్రామంలోని శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి ఆలయంలో మహా కుంభాభిషేకం కాలభైరవ స్వామి సంతాన నాగేంద్ర స్వామి విగ్రహాల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు గత మూడు రోజులుగా జరుగుతున్నాయి.హంపి పీఠాధిశులు విద్యారణ్య విరూపాక్ష పరమహంస శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వాముల చే కార్యక్రమంలు నిర్వహించినందుకు ఆలయ కమిటీ కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలో రాజన్నపేట గ్రామంలో పాడిపంట ప్రజలందరూ సుఖసంతోషాలతో చూడాలని శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామిని కోరుకోవడం జరిగిందన్నారు. సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పురాతన ఆలయాన్ని అభివృద్ధి చేసి నందుకు గ్రామస్తులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు, ఆలయ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానన్నారు.కమీటీ ఆహ్వానం మేరకు వారు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు, మహోత్సవం సందర్భంగా యంత్ర ప్రతిష్ట విగ్రహ ప్రతిష్ట ప్రాణ ప్రతిష్ట కాలన్యాస నేత్రో అన్నం మహాబలి నివేదన పూర్ణహుతి కలశంలచే మహా కుంభాభిషేకం కార్యక్రమాలను బ్రహ్మశ్రీ రాచర్ల రఘురామ శర్మ రామకోటి రామచంద్ర శర్మ పర్యవేక్షణలో వైభవంగా జరిపించారు, మూడు రోజులు సువాసిని స్త్రీలచే సౌందర్య లహరి లలితా సహస్రనామ పారాయణములు నిర్వహించారు, కమిటీ వారు పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. శ్రీ శివ పార్వతి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.అనంతరం స్వామివారి పల్లకి సేవా కార్యక్రమాన్ని గ్రామ ప్రధాన వీధుల్లో అనంతరం ఆలయం వరకు నిర్వహించారు.స్వామి వారిని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, ఏజీపీ పసుల కృష్ణ, ఏఎంసి వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ గౌస్ బాయ్, కొమిరిశెట్టి తిరుపతి,గిరిధర్ బండారి బాల్రెడ్డి,తాజా మాజీ సర్పంచులు ముక్క శంకర్ రవీందర్ గుప్తా,కదిరె శ్రీనివాస్ గౌడ్,ఏఎంసి డైరెక్టర్లు మండే శ్రీనివాస్ యాదవ్ శెట్టిపల్లి బాలయ్య మేడిపల్లి రవీందర్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాతూరి భూపాల్ రెడ్డి,గోగూరి బాపురెడ్డి, సురేందర్ రాజన్నపేట మాజీ సర్పంచ్ ముక్క శంకర్ పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు,ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు.

# రూ. 20 లక్షల విలువైన దొంగిలించిన సొత్తు స్వాధీనం

**-15 కేసుల మిస్టరీ ఛేదన, ఆరు మంది అరెస్టు**
**-ఏసీపీ జి. విజయ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు బృందం కృషిని అభినందించిన పోలీస్ కమిషనర్**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 15 :** కరీంనగర్ జిల్లా గ్రామీణ ప్రాంత పరిధిలో గత కొన్ని నెలలుగా రైతులు పౌరుల ఆస్తులకు నష్టం కలిగించిన దొంగతనాల కేసుల ను జిల్లా పోలీసులు విజయ వంతంగా ఛేదించారు. ప్రధానంగా 12 కాపర్, కరెంట్ మోటార్ వైర్ దొంగతనాలు, మరియు 3 పశువులు, పందులు, గొర్రెలు-మేకల దొంగతనాల కేసుల (మొత్తం 15 కేసులు) మిస్టరీని ఛేదించి, ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు.చొప్పదండిలోని గుమ్లాపూర్ చౌరస్తా వద్ద పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీలలో అనుమానాస్పదంగా వెళ్తున్న ఒక బోలెరో క్యాంపర్ ఒక అశోక లేల్యాండ్ వాహనాలను ఆపి తనిఖీ చేయగా, ఈ దొంగతనాలలో పాల్గొన్న నిందితులు పట్టుబడ్డారు. దొంగిలించిన సొత్తును కొనుగోలు చేసిన స్క్రాప్ వ్యాపారి (రిసీవర్) కూడా పట్టుబడ్డాడు.1 మనుపాటి శేఖర్ డ్రైవర్ కట్టరాంపూర్ - కరీంనగర్, 2 మనుపాటి సంజీవ్ కూలీ విజయ నగరం కాలనీ -చొప్పదండి,3 ఉండాటి మహేశ్ పందుల వ్యాపారం బేగంపేట-రామగిరి,4బోదాసు కుమార్ ఆటో డ్రైవర్ వెల్జీపూర్-ఇల్లంతకుంట,(మం),5 సాగర్ల రంజీత్ డ్రైవర్ పెంచికల్పేట్ - కమాన్ పూర్, 6 బొడిగే సంపత్ (రిసీవర్) స్క్రాప్ వ్యాపారి సంతోష్‌నగర్ - చొప్పదండి, నిందితుల్లో ప్రధానమైన మనుపాటి శేఖర్ దొంగిలించిన సొమ్మును వాహనాల కిస్తీలు కట్టుటకు మరియు జల్సాలకు ఖర్చు చేసినట్లు అంగీకరించాడు.

**స్వాధీనం చేసుకున్న ఆస్తుల వివరాలు (మొత్తం విలువ రూ. 20 లక్షలు):**

**పోలీసులు ఈ క్రింది ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు:**

ఒక బోలెరో వాహనం, ఒక అశోక లేల్యాండ్ వాహనం,ఒక మోటార్ సైకిల్,3 క్వింటాళ్ల కాపర్ వైరు (స్క్రాప్ వ్యాపారి బొడిగే సంపత్ వద్ద నుండి కొంత స్వాధీనం చేసుకున్నారు).వీటి మొత్తం విలువ సుమారు రూ. 20,00,000/- (ఇరువై లక్షలు) గా అంచనా వేయబడింది.

**పోలీసు బృందం, కృషికి అభినందనలు:**

కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు జి. విజయ కుమార్, ఏసీపీ కరీంనగర్ రూరల్ నేతృత్వంలో ఈ కేసులను ఛేదించడం జరిగింది. ఈ బృందంలో ఏ. ప్రదీప్ కుమార్ (సిఐ చొప్పదండి),సంజీవ్ (ఇన్స్ పెక్టర్ మానకొండూర్),నరేష్ రెడ్డి (ఎస్ఐ),వంశీ కృష్ణ (ఎస్సై చొప్పదండి) సిబ్బంది అనిల్, రాజ్ నాయక్, హేమసుందర్, శ్రీనివాస్, హసనోద్దీన్ (హెచ్.సి), రవీందర్ సి.సి.ఎస్., సృజన్ తదితరులు పాల్గొన్నారు.వారి కఠినమైన కృషిని సీపీ అభినందించారు.పట్టుబడిన నిందితులపై సంబంధిత సెక్షన్ల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుని రిమాండ్‌కు తరలించనున్నామని సీపీ తెలిపారు. పరారీలో ఉన్న మిగిలిన 8 మంది నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయన్నారు.

# శివాజీ గోనేకాపు రెడ్డి సంఘ కార్యవర్గం ఎన్నిక



**చురకలు విలేకరి, రాయికల్, నవంబర్ 15 :** రాయికల్ పట్టణం శివాజీ గోనేకాపు రెడ్డి సంఘ నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కుంబాల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జిల్లాల పెద్ద మల్లారెడ్డి, కోశాధికారి కడపటి రాజేంధర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా కుర్మ రాజేంధర్ రెడ్డి, జిల్లాల గంగారెడ్డి,దమ్మ గంగారెడ్డి,జిల్లాల రాజరెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి సంఘ సభ్యుల సంక్షేమంతో పాటు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు.

## స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**-భక్తులకు ఉసిరి చెట్టు కింద భోజనాలు**



**చురకలు విలేఖరి వీణవంక నవంబర్ 15 :** వీణవంక మండల కేంద్రం లోని పురాతన శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం చివరి శనివారం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం, భోజనాలు భక్తులు ఉసిరి చెట్టు కింద చేయడం సాంప్రదాయమని అన్నారు.స్వామివారి కృప అందరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలోఆలయం కమిటీ ఛైర్మన్, భక్తులు పాల్గొన్నారు.

## హలో మాల,,,చలో ఢిల్లీ,,,పోస్టర్ను ఆవిష్కరించిన మాలసంఘాల నాయకులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 15 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మాల సంఘం ఆవరణంలో హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం పోస్టర్ను మాల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, మాల సంఘం జిల్లా అధ్యక్షులు నీరటి శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి ఎడ్ల రాజకుమార్ ఆధ్వర్యంలో పోస్టర్ను కడపత్రాన్ని ఆవిష్కరించారు. ఈనెల 26వ తారీఖున ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద జరిగే మాలల హక్కుల పోరాటాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రోడ్డ రామచంద్రం, జగన్, సందీప్, పాటి దేవయ్య, సతీష్, సాయి చందు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు

**-నివాళులు అర్పించిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ,నవంబర్ 15 :** గిరిజన హక్కుల కోసం పోరాడిన ఉద్యమ నాయకుడు బిర్సా ముండా జయంతి వేడుకలను గిరిజన సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం వేడుకలు నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, బిర్సా ముండా చిత్రపటానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. గిరిజన హక్కుల కోసం పోరాడిన ఉద్యమ నాయకుడు బిర్సా ముండా అని కొనియాడారు.ఇక్కడ డీటీడబ్ల్యూఓ సంగీత, ఏఓ రాంరెడ్డి, డీఎం డబ్ల్యూఓ భారతి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, ఎల్డీఎం మల్లికార్జున రావు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బీమా...పాలసీదారునికి ధీమా..!

**-పోస్టల్ అధికారుల విస్తృత ప్రచారం**
**-రూ.549 కె 10లక్షల భిమా,రూ.749కే రూ 15 లక్షల ప్రమాద భీమా**
**-పాలసీ తీసుకోవడానికి మొగ్గు చూపుతున్న జనం**






**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (15) :** పోస్టల్ శాఖ బీమా సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చింది. సంవత్సరానికి కేవలం రూ.549 కె 10లక్షల భిమా,రూ.749 కే రూ.15 లక్షల వరకు ప్రమాద బీమాను అమల్లోకి తీసుకువచ్చింది. ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ గ్రూపు,టాటా ఏఐజీ,అదిత్య బిర్లా కంపెనీలతో కలిసి ఈ్సరీరెన్స్ వర్తింపజేయాలని నిర్ణయించింది.అర్జున ప్రతి ఒక్కరికి అతి చౌకగా బీమాతో ధీమానిస్తుండంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతుంది.ఇటీవల వచ్చిన కరోనా ప్రభావం నేపథ్యంలో ప్రజలు ఇన్సూరెన్స్ పాలసీలపై దృష్టి పెట్టారు. కొత్త కొత్త బీమా పాలసీలను ఎంచుకున్నారు.అందుకు అనుగుణంగా తపాలాశాఖ ప్రజలకు ఎన్నో బహుళ ప్రయోజనాలను కల్పిస్తుంది. పోస్టాఫీసు ల్లో పొదుపు చేసుకునే డబ్బుకు మరింత భద్రత కల్పించడమే కాకుండా రెట్టింపు లాభాలను తీసుకొస్తున్నది.ప్రమాద బీమా,సుకన్య సమృద్ధి యోజన, పీఎం జేజేబీవై, ఏపీవై.సేవింగ్స్ బ్యాంకు ఖాతా ,తదితర రంగాలతో పాటు తాజాగా తీసుక వచ్చిన ప్రమాన బీమా పాలసీతో మరింత చేరువవుతున్నది. ఇంతకీ ఆ బీమా ప్రత్యేకత రూ.549 కె 10లక్షల భిమా,రూ.749కే రూ. 15 లక్షల వరకు ప్రమాద బీమా అంది స్తోంది.ఈ బీమా తీసుకొచ్చిన కొద్ది రోజుల్లోనే విశేష ఆదరణ లభించింది.తపాలశాఖ అధికారులు పేర్కొంటున్నారు.

**తక్కువ ఖర్చు పాలసీతో ప్రయోజనాలెన్నో....**

**సంవత్సరానికి రూ.549 కె 10లక్షల భిమా,**

రూ.749 ప్రీమియంతో రూ.15 లక్షల బీమా పొందవచ్చు.పాలసీదారు మరణించినా,ప్రమాదంలో శాశ్వత వైకల్యం పొందినా రూ.15 లక్షలు వరకు లబ్ది చేకూరుతుంది.అంతేగాక వైద్య ఖర్చులకు రూ.60వేలలోపు, విద్యా ప్రయోజనాలు 10 శాతం లేదా రూ.లక్ష, దవాఖానలో రోజువారీ నగదు 10 రోజుల వరకు రోజుకు రూ. వెయ్యి, కుటుంబ రవాణా కోసం రూ.30 వేలు లేదంటే ఏది తక్కువైతే అది లభిస్తుంది.

**18 నుండి 60 సవత్సరాల వయసు వారు అర్హులు....**

ఈ ప్రమాద బీమాకు 18-60 సవత్సరాల మధ్య వయసు వారు అర్హులు.ఇప్పటి పరిస్థితిలో అందరికీ ప్రమాద బీమా అత్యవసరమే. వినియోగ దారుల సేవల్లో ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్,టాటా ఏఐజీ,అదిత్య బిర్లా ద్వారా తపాలాశాఖ ప్రమాద బీమాకు గ్రూప్‌యాక్సిడెంట్ గార్డ్ పాలసీ పేరిట పథకం అందుబాటులోకి తెచ్చింది.ఈ పథకంలో చేరాలనుకునే వారు సమీప పోస్టాఫీసుల్లో సంప్రదిం చాలి. రూ.100 చెల్లించి ఖాతా తెరచి సంవత్సరం ప్రీమియంతో ప్రారంభిం చవచ్చు. బీమా పాలసీలో ఖర్చుల కోసం రూ.30 వేలు. ప్రమాదవశాత్తు గాయాలపాలైతే రూ.60 వేలు, మరోవైపు ప్రమాదవ శాత్తు మరణిస్తే బాధిత కుటుంబాలకు రూ.549 కె 10లక్షల భిమా,రూ.749 కే 15 లక్షలు పరిహారం అందజేయనున్నారు. ఆధారపడిన ఇద్దరు పిల్లల చదువులకు రూ. లక్ష వరకు అందిస్తుంది. దీంతో పాటు రవాణా ఖర్చు కూడా అందుబాటులో ఉంటుంది.

**పోస్టల్ అధికారుల విస్తృత అవగాహన...**

జిల్లాలలోని ఆయా పటణం, గ్రామాలలో పోస్టల్ శాఖలో వచ్చిన పాలసీ లు రూ.549 కె 10లక్షల భిమా, రూ.749 లకే సంవత్సరం పాటు చెల్లించే ఈ పాలసీలో ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 15 లక్షలను చెల్లిస్తారని,ఈ పాలసి పట్ల జగిత్యాల జిల్లాలోని కోరుట్ల డివిజన్, మెట్ పల్లి డివిజన్, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, కోరుట్ల, మెట్ పల్లి మండ లంలోని ఆయా గ్రామాలలో పోస్టల్ పాలసీ పట్ల అదికారులు ప్రచారం చేస్తూ ఇప్పటికే వందల సంఖ్యలో పాలసీలు చేయిస్తూ బీడీ కార్మికులు, రోజు వారి కూలీ, హెూటల్ నిర్వహకులకు, ఆటో డ్రైవర్స్, వ్యవసాయ కూలీలకు,నిరుపేద కుంటుంబాలకు పూర్తి అవగాహన చేసి పోస్టల్ పాలసీల పట్ల అవగాహన చేసి పాలసీని అందచేస్తున్నారు.

**ప్రమాద బీమాపై విస్తృత ప్రచారం**
**పెండెం రవింధర్ (సబ్ పోస్ట్ మాస్టర్ - ఇబ్రహింపట్నం)**



పోస్టల్ అధికారుల పర్యవేక్షణలో పోస్టల్ అధికారులు,బ్రాంచ్ పోస్టు మేన్ లు గ్రామాలలో,ప్రమాద బిమా పాలసీ రూ.549 కె 10లక్షల భిమా,రూ.749 కే 15 లక్షలు పరిహారం. సుకన్య సంవృద్ధి యోజన తదితర పోస్టల్ పథకాలను ప్రజలకు అందుబా టులో ఉండే విధంగా పోస్టల్ లో ఖాతాలు, పాలసీలు పొందేలా కృషి చేస్తున్నారు. పోస్టల్ పథకాల ద్వారా తక్కువ ప్రీమీయంతో మంచి ప్రయోజనాలు సద్వినియోగం చేసుకోవాలి.

**ప్రతి ఒక్కరికి లాభం చేకురిచే పాలసీ లు...**

**కోటగిరి రమేష్ (బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ వేములకుర్తి)**



తపాలా శాఖ ఎన్నో లాభా దాయక పథకాలను అమలు చేస్తున్నది. ముఖ్యంగా కొత్తగా తెచ్చిన ప్రమాద బీమా పాలసీ ప్రజలకు కొండంత భరోసాగా ఉంటుంది. ప్రీమియం దారు సంవత్సరానికి రూ.549 చెల్లిస్తే, అనుకో కుండా ఏదైనా ప్రమాదం జరిగితే నామినికి రూ.10 లక్షల వరకు,రు. 749 చెల్లిస్తె రు 15 లక్షల వరకు ప్రమాదం భిమ వర్తిస్తుంది. తపాల శాఖలో పాలసీని తీసుకొని ప్రజలు సద్వని యోగం చేసుకోవాలి. ఈ పాలసీ ప్రతి ఒక్కరికి లాభదా యకంగా ఉంటుంది. ఒక్కసారి పాలసీ తీసుకుంటే చాలు ఎలాంటి సందర్భంలోనైనా భరోసా అందుతుంది.

**గ్రామాల్లో ప్రచారం చేస్తు పాలసీ లు చేస్తున్నం**
**కోటగిరి అశోక్**
**అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ (వేములకుర్తి- యామపుర్)**



జిల్లా సూపరిండెంట్ సుపర్ ఆఫ్ పోస్టల్ అధికారి అదేశాల మేరకు గ్రామాల్లో పోస్టల్ అదికారులం కలిసి రోజు రెండు గ్రామాలకు వెళ్ళి పోస్టల్ శాఖలో నూతనంగా వచ్చిన రూ.549 పాలసీతో పాటు, సుకన్య తదితర పాలసీలను ప్రజలకు వివరిస్తూ సమిష్టిగా పనిచేస్తున్నాం. అవసరమైన వారికి అప్పటిక ప్పుడు పాలసీలు అందజేస్తున్నాము. ప్రజలు కూడా ప్రీమియం తక్కువగా ఉండడంతో ఆసక్తి ఈ పాలసీ తీసుకోవడానికి స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు.

# కామారెడ్డి బిసి సభకు తరలి వెళ్లిన నాయకులు

**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 15 :**
కామారెడ్డిలో శనివారం నిర్వహించిన బిసి ఆక్రోశ సభకు జగిత్యాల జిల్లా జెఏసి నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సభకు తరలివెళ్తున్న వాహనాలను కాంగ్రెస్ నాయకుడు ఆడువాల లక్ష్మణ్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యే విధంగా కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని, బిసి రిజర్వేషన్లను షెడ్యుల్ 9 లో చేర్చాలని డిమాండ్ చేశారు. సభకు వెళ్లిన వారిలో జిల్లా జెఏసి అధ్యక్షుడు మానాల కిషన్, ప్రధాన కార్యదర్శి పడాల శ్రీనివాస్, కార్యదర్శి సల్లూరి రాజుగౌడ్, శ్రీకాంత్ రెడ్డి, శేఖర్, వేణుమాధవ్, గంగాధర్, మల్లన్న, చాంద్ పాష తదితరులున్నారు.

## నారాయణపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన డి ఈ ఓ

**-పదవ తరగతి పరీక్షలో నూరు శాతం ఉత్తిర్ణత సాధించేందుకు కృషి చేయాలి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 15 :** ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాశాఖాధికారి వినోద్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఇందులో భాగాంగా మధ్యాహ్న భోజనంను పరిశీలించారు అనంతరం పదవ తరగతి విద్యార్థులను వివిధ సబ్జెక్టులలో గల సామార్థ్యన్ని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని అన్ని రకాల రిజిస్టర్ లను పరిశీలన చేశారు పాఠశాల పనితీరును ప్రధానోపాధ్యాయులు ఆకునూరి చంద్రశేఖర్‌ను అడిగి తెలుసుకున్నారు పదవ తరగతి పరీక్షలలో నూరు శాతం ఉత్తిర్ణత సాధించేందుకు కృషి చేయాలనీ ఉపపాధ్యాయులకు సూశించారు.

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా వాయిల రాజ్ కుమార్ నియామకం



**చురకలు విలేఖరి,కరీంనగర్, నవంబర్, 15 :** బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా కరీంనగర్ జిల్లాకు చెందిన వాయిల రాజ్ కుమార్ ను బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ గారు నియామక పత్రం  అందజేశారు. ఇట్టి నియమకానికి సహకరించిన బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘ నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వాయిల రాజ్ కుమార్ మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం అభివృద్ధికి మరియు బీసీల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని బీసీ పథకాలు ఎలా అమలు చేసుకోవాలని ప్రజలకు తెలియజేస్తూ అవగాహన కల్పించేందుకు కృషి చేస్తానని బీసీ రిజర్వేషన్లపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చేస్తూ పోరాటాలకు సంసిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు.

## మంత్రి వివేక్‌కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 15 :** హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ గెలుపులో కీలకపాత్ర వహించిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తొగరి తిరుపతి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. షేక్ పేటలోని మంత్రి కార్యాలయంలో తిరుపతి తదితరులు కలిసి మంత్రికి పుష్పగుచ్ఛం అందించి శాలువతో సత్కరించి సన్మానం నిర్వహించారు. ఇది ప్రజల గెలుపని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ గెలుపే ప్రజలు కాంగ్రెస్ వైపు ఉన్నారనే దానికి నిదర్శనం అని మంత్రి వివేక్ పేర్కొన్నారు. ఇదే ఉత్సాహంతో రానున్న రోజుల్లో స్థానిక సంస్థల్లో గెలిచే ధ్యేయంగా పనిచేస్తామని వివేక్ అన్నారు.

# 18న ఉమ్మడి జిల్లాల వాక్ఫ్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్మెంట్ సమావేశం

**-ముజాహిద్ హుస్సేన్**



**చురకలు విలేఖరి,కరీంనగర్, నవంబర్, 15 :** కరీంనగర్ ఉమ్మడి జిల్లాల మస్జిద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ రోజున తెలంగాణ రాష్ట్ర వాక్ఫ్ బోర్డు చైర్మన్ మహమ్మద్ అజ్మతుల్లా హుస్సేన్ కరీంనగర్ పర్యటన సందర్భంగా జిల్లా వాక్ఫ్ బోర్డు ప్రొటెక్షన్ అండ్ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు సమద్ నవాబ్ కమిటీ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలో ముస్లిం షాది ఖానాలో ఉదయం 11 గంటలకు ఈ సమావేశం జరుగు తుందని కరీంనగర్ ఉమ్మడి జిల్లాల మస్జిద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ ఉమీద్ పోరాటల్ వాక్ఫ్కు సంబంధించి మూడు భాగలపై మీద చర్చ నిర్వహించటం జరుగుతుందని కరీంనగర్ ఉమ్మడి జిల్లాల మస్జిద్ ఈద్గా కబ్రుస్థాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ వాటికి సంబంధించి ఈ సమావేశానికి హాజరై సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వటంతో పాటు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలిపారు ఈ అవగాహన సదస్సు కరీంనగర్ ఉమ్మడి జిల్లాలు కరీంనగర్ జగిత్యాల్, పెద్దపల్లి సిరిసిల్ల జిల్లాలతో పాటు రెవెన్యూ డివిజన్ రెవిన్యూ మండలాలు గ్రామీణ ప్రాంతాలకు చెందిన మస్జిద్ కమిటీ అధ్యక్షులు ఈద్గా కమిటీ అధ్యక్షులు ముస్లిం ఖబరస్థాన్ కమిటీ అధ్యక్షులు దీని మదర్స కమిటీ అధ్యక్షులు ముత్తవ్వలి ఆసు ఖానా ముస్లిం షాది ఖానా లకు సంబంధించిన కమిటీ నాయకులందరూ తమ దగ్గర ఉన్న అన్ని రకాల డాక్యుమెంట్లను రిజిస్ట్రేషన్ పేపర్లను గిఫ్ట్ ఇచ్చిన డాక్యుమెంట్స్ మరియు మీకు ఈ ఆస్తులు ఎలా వచ్చాయి దానికి సంబంధించిన అన్ని రకాల డాక్యుమెంట్లను పట్టుకొని ఆ రోజు హాజరు కావాలని అధ్యక్షులకు కమిటీ సభ్యులకు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు కమిటీ అధ్యక్షులకు సభ్యులకు ఏదైనా అడగాలని ఉన్నవారు కూడా ఈ యొక్క జిల్లా వాక్ఫ్ బోర్డు ప్రొటెక్షన్ అండ్ డెవలప్మెంట్ కమిటీ మీరందరూ సంప్రదించవచ్చు ఎందుకంటే డిసెంబర్ 5వ తేదీ లోపు వాక్ఫ్ బోర్డు లో ఇవి అన్ని ఆన్లైన్ సిస్టం ద్వారా వెంటనే నమోద చేయించుకోవాలని వారందరినీ మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# 8వ కాలనీలో బిజెపి తెలంగాణ చౌరస్తాలో సంబరాలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 15 :**
బీహార్ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధించి న సందర్భంగా స్థానిక 8వ కాలనీ చౌరస్తాలో బీజేపీ మండల అధ్యక్షులు ఆకుల శశికుమార్ ఆధ్వర్యంలో సంబరాలను నిర్వహించడం జరిగింది. పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొని ఎన్డీఏ విజయాన్ని ఆనందోత్సాహాలతో స్వాగతించారు.విజయోత్సవంలో స్వీట్స్ పంపిణీ చేసి బాణసంచా కాల్చడంతో ప్రాంతం మొత్తం సందడి వాతావరణం తో మార్మోగింది.అనంతరం నాయకులు మాట్లాడుతూ బీహార్ ఎన్నికలలో ప్రజలు ప్రధాని నరేంద్ర మోదీ అభివృద్ధి పథకాలకు,మంచి పాలనకు,ప్రజా ప్రయోజన కార్యక్రమాల కు ఆకర్షితులై స్పష్టమైన మద్దతు అందజేయడం జరిగింది అన్నారు.మోదీ గారి 'సబ్కా సాథ్ – సబ్కా వికాస్' సిద్ధాంతం దేశ ప్రజల హృదయాలను గెలుచుకుంటోంది అని పేర్కొన్నారు."దేశాన్ని శక్తివంతమైన , అభివృద్ధి చెందిన భారత దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రధాని మోదీ గారు చేస్తున్న కృషికి బీహార్ ప్రజలు ఇచ్చిన స్పందన ఈ విజయం అన్నారు.ఈ ఫలితం దేశ వ్యాప్తంగా మరోసారి ఎన్డీఏ పట్ల నమ్మకాన్ని బలపరుస్తోంది." అని పేర్కొన్నారు.ఎన్డీఏ ప్రభుత్వ అభివృద్ధి సంకల్పాన్ని ప్రశంసిస్తూ, ఈ విజయం రానున్న ఎన్నికలలో కీలక ప్రభావాన్ని చూపుతుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయ కులు మూకిరి రాజు,ఆకుల శశి కుమార్,ఆకుల కుమార్ గౌడ్,మారేపల్లి శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా నాయకులు బద్రి దేవేందర్,sk పాషా,పోట్ల వెంకటి,అంకం కుమార్,శెట్టిపాలెం నాగేందర్,చొప్పరి లక్ష్మన్,బండి రంజిత్,అనిల్ కుమార్ బి ఎం ఎస్ విహెచ్పి నాయకులు వేణుగోపాల్ రావు,దావా రాజిరెడ్డి,కందుల నరహరి,కాశెట్టి వెంకన్న,నాడెం నర్సయ్య లు పాల్గొన్నారు.

## దుద్దిళ్ళ 'చేయూత' ద్వారా
# సహాయ సహకారాలు అందిస్తాం



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ నవంబర్ 15 :** దుద్దేళ్ల చేయూత ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు పేర్కొన్నారు. శనివారం రాత్రి రొంపి కుంట గ్రామంలో కటకం సుధాకర్ కుటుంబానికి 25 కిలోల బియ్యాన్ని అందించి చేయూతనిచ్చారు. ఆపదలో ఉన్నవారికి ఆదుకునేందుకు దుద్దిల్ల చేయూత ప్రారంభించడం జరిగిందని వైనాల రాజు పేర్కొన్నారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదెల శ్రీధర్ బాబు రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శీను బాబు ల అండదండలతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు తాను స్వయంగా తీసుకెళ్లి అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇది నిరంతరంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భాద్రపు శంకర్, కోలా నరేందర్ గుమ్మడి వెంకన్న కమ్మగొని మల్లయ్య గౌడ్, గుమ్మడి సతీష్ ,గుమ్మడి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి సెంటర్ను ప్రారంభించిన
# శారద కుమారస్వామి



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ నవంబర్ 15 :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామపంచాయతీ పరిధిలోని మారుతీ నగర్ లో ఏర్పాటు చేసినటువంటి ఐకెపి సెంటర్ ను రేండ్ల శారద కుమారస్వామి శనివారం ప్రారంభించారు. మారుతీనగర్ లోని సొంత భూమిని రైతుల సౌకర్యార్థం ఐకెపి సెంటర్ నిర్వహణ కొరకు అనుమతి ఇచ్చారు. గత సంవత్సరం కూడా కల్వచర్ల గ్రామ రైతులు అమ్మకాలు జరిపేందుకు వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండడానికి ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహణ కొరకు సొంత స్థలాన్ని కేటాయించడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు.వడ్ల కొనుగోలు కేంద్రం నిర్వహణ కోసం సొంత భూమిని ఎలాంటి రుసుము లేకుండా కేటాయించడానికి సహకరించిన తోటి భాగస్వాములు రావికంటి సతీష్, గర్రెపల్లి రమేశ్ లకు రేండ్ల శారద కుమారస్వామి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## దేవాలయానికి
# విరాళం అందజేసిన ఎన్ఆర్ఐ



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ నవంబర్ 15 :** కోదండ రామాలయ నిర్మాణానికి ఎన్నారై 1,50,000 అందజేశారు.ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన దొడ్డ సమ్మయ్య శ్రీదేవి దంపతులు (ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ సోదరుడు).అడవి శ్రీరాంపూర్ గ్రామంలో నిర్మిస్తున్న కోదండ రామాలయం మరియు అయ్యప్ప స్వామి దేవాలయానికి 150000 ఒక లక్ష యాభై వేల రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారి కుటుంబానికి ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ మరియు ఇంత విరాళం ఇచ్చినందుకు వారి కుటుంబానికి గ్రామస్తులు ఆలయ కమిటీ మరియు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# ప్రతి వ్యక్తికి జీవిత బీమా అవసరం




**చురకలు ప్రతినిధి కమాన్పూర్ నవంబర్ 15 :** ఈ కాలంలో ప్రతి ఒక్కరికి జీవిత బీమా అవసరమని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డిప్యూటీ జనరల్ మేనేజర్ సతీష్ అన్నారు. శనివారంగోదావరిఖని (ఎన్టిపిసి) లో డిజిఎం సతీష్ చేతులమీదుగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్యాలయం ప్రారంభించబడింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఇప్పటివరకు 81 బ్రాంచీలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జీవిత బీమా గురించి ప్రతి ఒక్కరికి వివరించి వారి నుండి పాలసీలు సేకరించే బాధ్యత మీపై ఉందని ఆయన అన్నారు. నేడు ఏ సమయాన ఏం జరుగునో ఎవరికి తెలియదు కాబట్టి ఆ కుటుంబాలకు జీవిత బీమా ఎంత అవసరమో వివరించి వారి నుండి పాలసీలు సేకరించాలని అన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి తమ విధిగా పాలసీలు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎం వెంకటరాజం మల్లెత్తుల శ్రీనివాస్ బి ఎం తో పాటు డివో సాగర్ రావు ఎస్ ఓ లు గుజ్జుల రాజిరెడ్డి , జబ్బర్ ఖాన్ ,మల్లికార్జున్, ఎగ్జిక్యూటివ్స్ సాగర్, సతీష్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పోటీలకు ఎంపికైన నల్లవెల్లి ఆనంది



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ నవంబర్ 15 :** కమాన్పూర్ మండల కేంద్రానికి చెందిన నల్లవెల్లి ఆనంది జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. శనివారం హైదరాబాదులోని జిమానా మైదానంలో జరిగిన 69వ ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి పోటీల్లో 800 మరియు 400 మీటర్ల అండర్ 17 విభాగంలో గోల్డ్ మెడల్ సాధించింది. దీంతో డిసెంబర్లో ఉత్తరప్రదేశ్ లోని లక్నోలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఆనంది ఎంపికైంది. రిలే గోల్డ్ మెడల్ కరీంనగర్ జోన్ కి వన్నెతెచ్చింది.జాతీయ పోటీలకు ఎంపికైన ఆనందిని కమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి, కోశాధికారి డాక్టర్ పి విజయకుమార్, గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కాశీ మల్ల సుధాకర్ లైన్స్ క్లబ్ సభ్యులు బండ సాయి శంకర్,లయన్ జబ్బార్ ఖాన్,లయన్ గాదె బాలయ్య, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.మరెన్నో పథకాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

# పిఓ జింగిటి రాజశేఖర్‌కు ఆత్మీయ వీడ్కోలు సన్మానం

**-ప్రవీణ్ బి ఫాటింగ్‌కు ఆత్మీయ స్వాగత సన్మానం**
**-ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ, రక్షణతో నాణ్యతగల ఉత్పత్తి సాధించండి -పిఓ రాజశేఖర్**
**-ఓసి1 అంటేనే స్నేహభావం- ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 15 :** సింగరేణి సంస్థ ఆర్జీ3 ఓసి2 కు బదిలీపై వెళ్లుచున్న ఓసీ1 ప్రాజెక్ట్ అధికారి జింగిటి రాజశేఖర్ కు ఆత్మీయ వీడ్కోలు సన్మానం,వారి స్థానంలో నూతన పీఓగా వచ్చిన ప్రవీణ్ వి ఫాటింగ్‌కు స్వాగత సన్మానం చేసిన ఓసి1 ఉద్యోగులు.సింగరేణి ఆర్జీ3 ఓసి1 గని ఆపరేషన్స్ సైట్ ఆఫీస్ మరియు బేస్ వర్క్షాపులో ఏర్పాటుచేసిన సమావేశంలో గత సంవత్సరం నవంబర్ నెలలో పిఓగా విచ్చేసి గని ఉద్యోగులతో కుటుంబ సభ్యులుగా కలిసి స్నేహపూర్వకంగా పనిచేసిన పిఓ జింగిటి రాజశేఖర్‌ను ఇదే ఏరియాలో ఓసీ2లో తన అనుభవం,కంపెనీ అవసరాల దృష్ట్యా సింగరేణి యాజమాన్యం బదిలి చేసిన సందర్భంలో పలువురు మాట్లాడుతూ బదిలీ అనేది సహజమని, గతంలోని సహాయ మేనేజర్‌గా వచ్చేసి షిఫ్ట్, జనరల్ షిఫ్ట్ ఇన్చార్జిగా ఉద్యోగులతో కుటుంబ సభ్యుడిగా పనిచేసి, పదోన్నతితో బదిలి అయ్యి,తిరిగి గత సంవత్సరం ప్రాజెక్టు అధికారిగా విచ్చేసి సంవత్సరం కాలం పాటు ఉద్యోగులతో గని పైఅధికారిగా అందరితో మృదు స్వభావంతో పనిచేసిన తీరును కొనియాడుతూ, ఓసి1ను వీడడం బాధగా ఉన్నను వారు పదోన్నతిలో ఉన్నందున తిరిగి జనరల్ మేనేజర్‌గా,మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాలు, తువ్వాలు,కండువాలు,పగిడి ధరింపజేసి, పూలదండలు వేసి,పుష్పగుచ్చాలు, బొకేలు,జ్ఞాపికలు,బహుమతులు అందజేసి,స్వీట్,ఖర్జూరాలు తినిపించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ ఓసి1 ఉద్యోగులు ఎప్పుడు మొదటి స్థానంతో మంచి పేరున్న గనిని మర్చిపోనని సహకరించిన ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ రానున్న కాలంలో గని పరిస్థితులు,గనిలో తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేస్తూ, ఉద్యోగులందరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి, రక్షణతో కూడిన నాణ్యతగల ఉత్పత్తి తేవాలని కోరారు. నూతనంగా వచ్చిన ప్రవీణ్ వి ఫాటింగ్ తన గురించి పరిచయం చేసుకొని గనిలోని ఉద్యోగులను ఉద్దేశించి గత అధికారులకు సహకరించినట్లుగానే ఉత్పత్తికి తోడ్పడాలని కోరారు.అధికారుల సంఘం,ఐఎన్టియుసి,ఏఐటీయూసీ, టీబీజీకేఎస్,సిఐటియు,హెచ్ఎంఎస్, తదితర యూనియన్ నాయకులు, బ్లాస్టింగ్, సర్వే, సేఫ్టీ, పంప్ సెక్షన్, ఎస్& డి, సిహెచ్పి డిపార్ట్మెంటులు, ఆపరేటర్స్, హెడ్ ఓవర్మెన్లు, కాంట్రాక్ట్ ఉద్యోగులు, ప్రైవేట్ డ్రైవర్స్, తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించిన ఈ కార్యక్రమంలో గని కాలరీ మేనేజర్ రావుల పాపయ్య,అధికారుల సంఘం ప్రతినిధి మధు,ఐఎన్టియుసి కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్,ఏఐటియుసి పిట్ కార్యదర్శి డీటీరావు,వెంకటస్వామి,గని సంక్షేమ అధికారి కోక సాయి స్వరూప్, అధికారులు బైరి రమేష్, జనార్ధన్, కె.వి రమణారెడ్డి, కిషన్, కుందు, అజయ్ కుమార్, మోహన్, ఫణీంద్ర, అబ్దుల్ నబీ, రఘువరణ్, నాయకులు బొడిగం మల్లారెడ్డి,పింగిలి సంపత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కొలిపాక సారయ్య,మోత్కూరి సాంబయ్య,ప్రవీణ్ రెడ్డి,రవికుమార్, బాలాంకుస్, నరేష్,ఇస్మాయిల్, పోతరాజు రవికుమార్,శ్రీకాంత్రావు, పూర్ణాకర్,మల్లేష్, శేఖర్, శ్రీనివాస్, జిట్టు శ్రీనివాస్, రాఘవరెడ్డి, చుక్కల కుమార్,మెంగాని కృష్ణ, పి.రవీందర్రావు వేణుగోపాల్, సత్యారావు, కుందారపు బాపు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీల్లో అత్యంత వెనుకబడిన కులాల కొరకు మరో వర్గీకరణ చేపట్టాలి

**-బీసీల్లో అత్యంత వెనుకబడిన కులాలను ఆదుకోవాలి**
**-కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ జీ**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 15 :** 113 కులాలుగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ప్రవేశ పెట్టడం అభినందనీయమని,ఈ తరుణంలో బీసీల్లో అత్యంత వెనుకబడిన కులాల కొరకు తీవ్ర అన్యాయం జరుగుతున్నందున మరో వర్గీకరణ అవసరం ఉన్నదని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ జీ పేర్కొన్నారు.బీసీలలో ఎంతో కొంత ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందిన కులాలే ఎక్కువ లబ్ధి పొందుతున్నారని, అట్టడుగున ఉన్న కొన్ని బీసీ కులాలకు ఎలాంటి లబ్ధి చేకూరడం లేదనే చర్చ నడుస్తుందన్నారు. మున్నూరు కాపు, యాదవ, గౌడ, ముదిరాజ్ వంటి సామాజిక వర్గాలు కొంతమేర అభివృద్ధి చెందినప్పటికీ బీసీ రిజర్వేషన్ల పలాలు వారే పొందుతున్నట్లు ఇతర బీసీ కులాలు భావిస్తున్నాయన్నారు. చాకలి, మంగలి, కుమ్మరి, గంగాపుత్ర, మేర, ఆరెకటిక లాంటి కులాలకు రిజర్వేషన్ల లబ్ధి చేకూరడం లేదన్నారు. అందువల్ల బీసీలలో ఉన్న ఏ,బి,సి,డి,ఈ గ్రూపులను తిరిగి వర్గీకరించాలని ఎటువంటి రిజర్వేషన్ల లబ్ధి పొందని వారికి రిజర్వేషన్లు పొందే గ్రూపులలో చేర్చాలని ఆయన పేర్కొన్నారు. జనాభా ఎక్కువగా ఉన్న కొన్ని కులాలకి ఎక్కువ అవకాశాలు దక్కడం వల్ల బీసీ రిజర్వేషన్ల లక్ష్యం నెరవేరడం లేదని అన్నారు. ఇంతవరకు కొన్ని కులాలు శాసనసభ మెట్లు కూడా ఎక్కలేదని ఆయన ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లను శాస్త్రీయంగా అమలు చేసి అత్యంత వెనుకబడిన కులాల రిజర్వేషన్ల పలాలు అందేటట్టు చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. అందుకు తగినట్టుగా ఏ,బి,సి,డి,ఈ తో పాటు మరొక వర్గీకరణ చేసి ఈ,జి గ్రూపులు ప్రవేశపెట్టి అత్యంత వెనుకబడిన కులాలను చేర్చి వారికి కొంత పర్సెంటేజీ ఇచ్చి ఆదుకోవాలని గోటికార్ కిషన్ జీ విజ్ఞప్తి చేశారు.

# కరీంనగర్ భరోసా కేంద్రాన్ని సందర్శించిన సీపీ గౌష్ ఆలం

**-బాధిత మహిళలకు భరోసా కల్పించడంలో కేంద్రం కీలక పాత్ర - సీపీ గౌష్ ఆలం**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 15 :** కరీంనగర్ జిల్లా పోలీసు కమీషనర్ శ్రీ గౌష్ ఆలం గారు శనివారం నాడు నగరంలోని భరోసా కేంద్రాన్ని సందర్శించి, కేంద్రం పనితీరును సమీక్షించారు. భరోసా కేంద్రం ఏర్పాటు మొదలు ఇప్పటివరకు బాధితులకు అందించిన సేవలు, వాటి సత్ఫలితాలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

**కేంద్రం ఏర్పాటు & లక్ష్యం:**

గత సంవత్సరం డిసెంబర్ 22న అప్పటి డీజీపీ డా. జితేందర్ గారు ప్రారంభించిన ఈ కేంద్రం, మహిళలు మరియు చిన్న పిల్లలపై లైంగిక వేధింపులు లేదా చిత్రహింసలకు గురైన సందర్భాలలో బాధితులకు ఒకేచోట న్యాయ సహాయం, వైద్యం, మరియు సైకోథెరపీ అందించే లక్ష్యంతో పనిచేస్తోంది. భరోసా కేంద్రం తక్షణమే స్పందించి సేవలు అందిస్తూ, బాధితులకు అండగా నిలుస్తోందని సీపీ తెలిపారు.

**ముఖ్య సేవల వివరాలు (డిసెంబర్ 2024 నుండి):**

సీపీ గౌష్ ఆలం వెల్లడించిన ప్రకారం, భరోసా కేంద్రం ద్వారా ఇప్పటివరకు అందించిన సేవల సంక్షిప్త వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

POCSO కేసులు నమోదు : 45,రేప్ కేసులు నమోదు: 15,ఇతర కేసులు నమోదు: 03,భారతీయ నాగరిక సురక్ష సంహిత సెక్షన్ 180 ప్రకారం స్టేట్ మెంట్ రికార్డు చేసినవి: 59,భారతీయ నాగరిక సురక్ష సంహిత సెక్షన్ 183 ప్రకారం స్టేట్ మెంట్ రికార్డు చేసినవి: 54,వైద్య సహాయం అందించినవి: 43,అవగాహనా కార్యక్రమాలు (పాఠశాలలు/కళాశాలలు/గ్రామాల్లో): 44,శిక్షణ ఇప్పించడం (ఆసక్తి కలిగిన రంగాల్లో): 03,బాధితులకు డెలివరీ చేపించినవి: 02,గర్భస్రావం చేపించినవి: 06,సేవల అనంతరం ఇంటి వద్ద బాగోగులు తెలుసుకునేందుకు సందర్శనలు: 39

**నష్టపరిహారం:**

నష్టపరిహారం కోసం 39 మంది బాధితుల తరపున దరఖాస్తులు సమర్పించగా, ఇప్పటివరకు 11 మంది బాధితులకు గాను రూ. 3,50,000/- (మూడు లక్షల యాభై వేల రూపాయలు) అందజేయడం జరిగిందని సీపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీమతి శ్రీలత, ఎస్సై మనీషా తో పాటు భరోసా కేంద్ర సభ్యులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పోలీస్ కమీషనర్ కేశవపట్నం పోలీస్ స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీ




**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 15 :** కరీంనగర్ పోలీస్ కమీషనర్ శ్రీ గౌష్ ఆలం నేడు కేశవపట్నం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పనితీరును, పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిని, వాటికి సంబంధించిన కేసు డైరీలను పోలీస్ కమీషనర్ పరిశీలించారు. దర్యాప్తు వేగవంతం చేయాల్సిన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఠాణాలోని ముఖ్యమైన రికార్డుల నిర్వహణను, ముఖ్యంగా క్రైమ్ రిజిస్టర్, జనరల్ డైరీలతో పాటు ఇతర ముఖ్య రికార్డులను సమీక్షించారు. రికార్డుల నిర్వహణ పారదర్శకంగా, నిబంధనల ప్రకారం ఉండాలని ఆదేశించారు.తనిఖీ అనంతరం, కమీషనర్ శ్రీ గౌష్ ఆలం ఠాణా అధికారి (ఎస్సై) శేఖర్ కి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా రాత్రిపూట గస్తీని పెంచడం ద్వారా శాంతిభద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు సరిచేసి, డిజిటల్ ఫార్మాట్‌లో కూడా భద్రపరచాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసీపీ మాధవి, హుజురాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ వెంకట్ మరియు కేశవపట్నం ఎస్సై శేఖర్ ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రత్యేక లోక్ అదాలత్‌లో 303 కేసులు పరిష్కరిష్కారం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 15 :** ప్రత్యేక లోక్ అదాలత్ లో 303 కేసులు పరిష్కరిష్కారం అయ్యాయని అందుకు గాను రూ.61,53,958/- లను నష్ట పరిహారంగా ఇప్పించడం జరిగిందని జిల్లా ఇంచార్జి ప్రధాన న్యాయమూర్తి, అధ్యక్షురాలు జిల్లా న్యాయ సేవాధికర సంస్థ శ్రీమతి బి.పుష్పలత తెలిపారు.

**కేసుల వివరాలు:**

మోటార్ వాహన ప్రమాద కేసులు: 01,సివిల్ తగాదాలు : 14,భూ సేకరణ కేసులు: 02,క్రిమినల్ కేసులు: 278, ఎక్సైజ్ కేసులు: 04,చెక్ బౌన్స్ కేసులు : 03,కుటుంబ తగాదాలు : 01

ఈ కార్యక్రమంలో గౌరవ పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్, సీనియర్ సివిల్ జడ్జి, సిరిసిల్ల - కమ్ - FAC: కార్యదర్శి శ్రీ.పి. లక్ష్మణాచారి , ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి , శ్రీ.ఎ.ప్రవీణ్ , 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి , శ్రీమతి కె. సృజన,II వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి, కుమారి జి. మేఘన, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్, లోక్ అదాలత్ సభ్యులు, ఇతర న్యాయవాదులు, పోలీసులు కక్షిదారులు పాల్గొన్నారు.